www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 318 | Rangareddy | Editor : Yela Purushotham | 5,Thursday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ఆశీర్వదించండి..

**• మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు నుంచి శ్రీశైలం ను గెలిపించాలని విజ్ఞప్తి..**



మొయినాబాద్,04 ఫిబ్రవరి (నగర నిజం): అవకాశము ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి శ్రీశైలంను గెలిపించాలని 9వ వార్డ్ అభ్యర్థి శ్రీశైలంవిజ్ఞప్తి చేస్తున్నారు ఈ సందర్భంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మైనాబాదు మున్సిపల్ లోని ఎంకేపల్లి గ్రామంలో 9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా జల్లెల శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తూ ఇంటింటి ప్రచారంలో భాగంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు అండగా ఉంటానని పేర్కొంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు తనను గెలిపిస్తే ఐదు సంవత్సరాల కాలంలో మీకోసం చేయనున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు గ్రామంలో ప్రతి ఆడబిడ్డ పెండ్లికి తనవంతు కృషిగా కళ్యాణ లక్ష్మి పేరుతో 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించనున్నట్లు సూచించారు గర్భిణీ స్త్రీలకు 15000 ప్రమాదవశాత్తు సహజ మరణం గానీ సంభవించినప్పుడు 11000 విధంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేసేందుకు ధనవంతు శాసకక్తులకు విచ్చేస్తానని పేర్కొన్నారు అభివృద్ధి చేసే వారిని గుర్తించి అభివృద్ధిని చేసే వారిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం జోరుగా సాగిస్తున్నారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే సీఎం కప్ లక్ష్యం

**• పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన నియోజకవర్గస్థాయి సీఎం కప్ క్రీడలు**



నగర నిజం ఫిబ్రవరి 04 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో గల పాఠశాలల స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి.. వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సీఎం కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ 2025-2026 పటాన్చెరు నియోజకవర్గస్థాయి క్రీడలను క్రీడాజ్యోతి వెలిగించి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తూ వారు అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నానని తెలిపారు. ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి సంవత్సరం వివిధ క్రీడా అంశాలలో మైత్రి మైదానం వేదికగా జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు.. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని మండల స్థాయి క్రీడల్లో ఎంపికైన 400 మంది విద్యార్థులు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సిఐ వినాయక రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు నాయక్, రాములు, సుధాకర్, విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నితిన్ నబీన్ కు ఘనంగా స్వాగతం పలికిన సేవెళ్ల మహేందర్

**• శంషాబాద్ విమానాశ్రయంలో నితిన్ నబీన్ ను కలిసిన మహేందర్**



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ను బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ ఘనంగా సన్మానించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యాక బుధవారంనాడు తొలిసారిగా తెలంగాణ పర్యటనకు విచ్చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న నితిన్ నబీన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్.... ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడుగా నియమితులైనందుకు అభినందనలు తెలిపారు.

## 23వ వార్డులో బిఆర్ఎస్ కార్యాలయమును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



తాండూర్ ఫిబ్రవరి 4::: వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 23వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ వార్డులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని వార్డులోని ఓటర్లతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించి, అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి పరిమిళ రవీందర్ గారిని కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రారంభానికి సిద్ధమైన పటాన్చెరు గోకుల్ నగర్ గోకుల్ ఫంక్షన్ హాల్

**• నాలుగు కోట్ల రూపాయలతో.. ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్ నిర్మాణం:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**



నగర నిజం ఫిబ్రవరి 04 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న గోకుల్ ఫంక్షన్ హాల్ పనులు పూర్తయ్యాయని.. అతి త్వరలో ప్రారంభించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గోకుల్ నగర్ లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ ను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులు.. విశాలమైన గదులతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కుల పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అతి త్వరలో ఫంక్షన్ హాల్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్, రాజన్ సింగ్, జిహెచ్ఎంసి ఏఈ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికలు

**• బీఆర్ఎస్ అభ్యర్థులకు ఊపునిచ్చిన శంభీపూర్ రాజన్న, కొలన్ బాల్ రెడ్డి**



నగర నిజం ఫిబ్రవరి 04 సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ ఎన్నికలలో భాగంగా ఖాజీపల్లి గ్రామ పరిధిలోని 181 జీఎంఆర్ కాలనీలో 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గద్దె సుష్మా గణేష్, 6వ వార్డు అభ్యర్థి గండి స్వప్న కుమార్ యాదవ్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజన్న, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఇంటింటా తిరిగి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంభీపూర్ కృష్ణ, మాజీ సర్పంచ్ గద్దె నర్సింహా, మాజీ ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు తమ మద్దతును ప్రకటించారు.

## తెలంగాణ వారసత్వ పరిరక్షణకు అభివృద్ధి చేసుకుందాం



మొయినాబాద్, 04 ఫిబ్రవరి (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర వారసత్వ సంరక్షణను బలోపేతం చేసే దిశగా అభివృద్ధి చేసుకుందామని ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఆర్ట్ కల్చరల్ హెరిటేజ్ రంగారెడ్డి జిల్లా చాప్టర్ డిపార్ట్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం చేసుకున్నారు ఈ సందర్భంగా ప్రొఫెసర్ అర్జున్ రావు కటాడి డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ ప్రభుత్వం ప్రొఫెసర్ ఏ ఆర్ జె గాయత్రి కన్వీనర్ ఇంటెక్ రంగారెడ్డి జిల్లా చాప్టర్ ద్వారా ఒప్పంద శాంతకం చేసి పరస్పరం పత్రాలను మార్చుకున్నారు ఈ సందర్భంగా వారసత్వ స్థలాల సంరక్షణ డాక్యుమెంటేషన్ పరిశోధన మ్యూజియం అభివృద్ధి ప్రజా అవగాహన కార్యక్రమాలు సంయుక్తంగా చేపట్టాలని పేర్కొన్నారు డాక్టర్ పి నాగరాజు ప్రశాంత్యాలకులు మ్యూజియం డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ మల్లు నాయక్ సహాయ సంచాలకులు డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ ప్రొఫెసర్ ఏఆర్ జి సునీల్ కుమార్ సహ కన్వీనర్ ఇంటెక్ రంగారెడ్డి జిల్లా చాప్టర్ జగ్గరాజు బి సభ్యులు ఇంటెక్ రంగారెడ్డి జిల్లా ఈ సందర్భంగా ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు ద్వారా ఇంటెక్ వంటి వారసత్వ సంస్థల మధ్య భాగస్వామ్యం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని చరిత్రక సాంస్కృతిక సంపదను శాస్త్రీయంగా సంరక్షించవచ్చునని సూచించారు ప్రొఫెసర్ ఆర్కిటెక్ట్ గాయత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో వారసత్వ సంరక్షణకు సమన్వయ పూర్వకమైన కార్యాచరణ సాధ్యమవుతుందని తెలిపారు విద్యార్థులు నిపుణులు ప్రజల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు అనంతరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కు గ్రాండ్ వెల్కమ్ చెప్పిన బైతి శ్రీధర్ యాదవ్

**• నితిన్ నవీన్ ప్లే కార్డులతో వినూత్న స్వాగతం**




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులై తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్ కు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా నేత బైతి శ్రీధర్ యాదవ్ వినూత్న రీతిలో స్వాగతం పలికారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యాక బుధవారం నాడు తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేశారు నితిన్ నబీన్. అయితే పార్టీ జాతీయ అధ్యక్షుడు హోదాలో తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్ కు శంషాబాద్ విమానాశ్రయంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ యాదవ్ వినూత్న రీతిలో గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. నితిన్ నబీన్ తో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు, శ్రీధర్ యాదవ్ చిత్రపటాలతో కూడిన ప్లే కార్డులను ప్రదర్శిస్తూ జాతీయ అధ్యక్షుడికి ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా రాష్ట్ర పర్యటన విచ్చేసిన నితిన్ నబీన్ పర్యటన విజయవంతమైందని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి అపూర్వ రీతిలో స్వాగతం పలికారని ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ పేర్కొన్నారు.

నగరనిజం

5 గురువారం,ఫిబ్రవరి,2026

# 16వ వార్డులో దూసుకుపోతున్న కాంగ్రెస్..

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న
- 16వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నారా శ్రీలత శ్రీకాంత్



తాండూర్ ఫిబ్రవరి 4:::వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో 16వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నారా శ్రీలత శ్రీకాంత్ చేతి గుర్తుకు ప్రచారాన్ని వేగవంతం చేశారు. బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.చేతి గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని 16వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి నారా శ్రీలత శ్రీకాంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి.. ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంగలి నర్సిములు, రియాజ్, చంద్ర శేఖర్, పల్లె పరమేశ్వర్, నారా అశోక్, శివకుమార్, వెంకటేష్, పకిరప్ప ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలతో మహిళల ప్రచారం

- చిట్కుల్ 4వ వార్డులో కాంగ్రెస్ జోరు



నగర నిజంఫిబ్రవరి 04 సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 4వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి నీలం కవిత ముదిరాజ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం నుంచే వార్డు మహిళలతో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థి నీలం కవిత చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, మహిళల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ చీరలు ధరించి మహిళలు నిర్వహించిన ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, కాలనీ వాసుల దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతును ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలే నా గెలుపుకు తోడ్పాట వెంపటి ఉమా,

- 29వ వార్డు అభ్యర్థిగా గెలుపుపై ఆత్మవిశ్వాసం



ఖమ్మం ,(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 4ఖమ్మం జిల్లా ఎధుల పురం మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 29వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న వెంపటి ఉమా ప్రచారంలో భాగంగా గడప గడప కి వెళ్తూ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలంటూ కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ తమ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మేని ఫెస్టివల్ పథకాలే తన గెలుపుకు కారణమంటూ ఆత్మవిశ్వాసంతో ప్రచారం చేస్తున్నారు ఈ ప్రచారంలో తనతో పాటుగా వెంపటి వెంకటేష్, వెంపటి రాము, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్.డీ.



నగర నిజం ఫిబ్రవరి 04 సంగారెడ్డి ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్ -ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్-ఆధారిత, అల్ట్రాసౌండ్-ప్రతిస్పందించే నానోబబుల్లను అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు.ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్-సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు.డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆదరించి.. దీవించండి..

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న
- 18వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గౌరి రాములు





తాండూర్ ఫిబ్రవరి 4:::వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో 18వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గౌరి రాములు చేతి గుర్తుకు ప్రచారాన్ని వేగవంతం చేశారు. 18 వ వార్డులో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.చేతి గుర్తుకు ఓటు వేసి తన ను గెలిపించాలని 18వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గౌరి రాములు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనునిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి.. ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె పరమేశ్వర్, రియాజ్, రాజు రెడ్డి, శ్రీధర్, కృష్ణ, గోపాల్, శ్రీధర్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో అందరూ భాగ్యసములవ్వాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 నగర నిజం : సామాజిక న్యాయం, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ సామాజికపరంగా, వివక్షతో కూడిన సమాజంలో మార్పు రావాలన్న సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడాలని, ఏ రూపంలోనైనా అన్యాయని ఎప్పుడూ సమర్థించవద్దని కలెక్టర్ సూచించారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తూ న్యాయమైన, సామరస్య పూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ మరియు భారతదేశ కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిబిసిడిఓ మాధవ రెడ్డి లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అవకాశం కల్పించండి.. అభివృద్ధి చేస్తా..

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న
- 17వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సనా తబస్సుమ్ వసిమ్ అక్రమ్



తాండూర్:వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో 17వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సనా తబస్సుమ్ వసిమ్ అక్రమ్ చేతి గుర్తుకు ప్రచారాన్ని వేగవంతం చేశారు. బుధవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర యూత్ నాయకులు అమీర్ అబ్దుల్లా, నారా జైపాల్,. అన్వార్ ఖాన్ తదితర కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 17వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సనా తబస్సుమ్ వసిమ్ అక్రమ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి.. ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- నితిన్ నబీన్ పర్యటన నేపథ్యంలో తొండుపల్లి నుండి శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు బీజేపీ కార్యకర్తల బైక్ ర్యాలీ



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటనను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులయ్యాక బుధవారంనాడు తొలిసారిగా తెలంగాణ పర్యటనకు విచ్చేశారు నితిన్ నబీన్. ఈ నేపథ్యంలో నితిన్ నబీన్ కు ఘనంగా స్వాగతం పలకడానికి గాను ఆ పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఔటర్ రింగ్ రోడ్డు టోల్ గేట్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేతలు కొండా పరమేష్ గౌడ్, కొండా ప్రవీణ్ గౌడ్ స్వయంగా బైకులు నడుపుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. జై శ్రీరామ్.... నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి... నితిన్ నబీన్ జిందాబాద్ అంటూ దారి పొడవునా పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నితిన్ నబీన్ కు స్వాగతం పలుకుతూ పార్టీ నేతలు శంషాబాద్ విమానాశ్రయం రోడ్డు నుండి హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పొడవునా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా తెలంగాణ పర్యటనకు విచ్చేసిన నితిన్ నబీన్ కు పార్టీ నేతలు కార్యకర్తలు అపూర్వ రీతులో స్వాగతం పలకడం ఆనందంగా ఉందని బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ ప్రకటించారు.


# రామచంద్రాపురంలో ఉద్రిక్తత

- మేయర్ విజయలక్ష్మి కాన్వాయ్ అడ్డగింత



నగర నిజం ఫిబ్రవరి 04 సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పట్టణంలో సుమారు 40 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటనకు నిరసన సెగ తగిలింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు మేయర్ కాన్వాయ్‌ను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.స్థానిక హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో కుర్మ సంఘం భవన నిర్మాణాన్ని చేపట్టడాన్ని బీజేపీ నాయకులు, స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. దేవాలయ ప్రాంగణాల్లో కుల సంఘాల భవనాలు కాకుండా, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్థానిక కార్పొరేటర్ ఏకపక్ష నిర్ణయాల వల్ల పట్టణ అభివృద్ధి కుంటుపడుతోందని బీజేపీ నేత నర్సింహా గౌడ్ విమర్శించారు.మేయర్ కాన్వాయ్ ముందర స్థానిక కార్పొరేటర్ అనుచరులు, గ్రామ పెద్దల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని తోపులాటకు దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన మేయర్ పర్యటనలో ఈ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణ జాగృతి అధ్యయన కమిటీలతో కల్వకుంట్ల కవిత వరుస సమావేశాలు



హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూస్ ); తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ సమగ్రాభివృద్ధి – సబ్బండ వర్గాల వికాసం – సామాజిక తెలంగాణ సాధన కోసం 50 అధ్యయన కమిటీలను ఏర్పాటు చేసారు.తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా బ్లూ ప్రింట్ రూపొందిస్తున్న అధ్యయన కమిటీలు ఇప్పటికే నివేదిక సమర్పించాయి. పలు కమిటీలు.. మిగతా కమిటీలు.. త్వరలోనే నివేదికలు ఇవ్వనున్నాయి. ఒక్కో కమిటీలో జాగృతి అధ్యక్షురాలు ముగ్గురు నుంచి నలుగురు సభ్యులను నియమించేరు.ఆయా రంగాల నిపుణులు, ప్రముఖులు, క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా నివేదికల రూపకల్పన జరుగుతుంది.ఆయా కమిటీల నివేదికల ఆధారంగా రాష్ట్ర అభివృద్ధితో పాటు వివిధ వర్గాల ప్రజల సాధికారత కోసం రూట్ మ్యాప్ రూపొంచే ప్రయత్నాల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిమగ్నమైనారు.

# కనుల పండుగ గా శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి సంస్థ 25 వ వార్షికోత్సవం



హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూస్ );నేరెడ్మెట్ దీన్దయాల్నగర్ లోని శ్రీ విజయ వినాయక దేవాలయము లో శ్రీ మహా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు,హోమములు , సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అన్నదానము వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాశర్మ సంధ్య దంపతులు ఆధ్వర్యములో నిర్వహించారు.ముందుగా పల్లకిసేవ, కలశ స్థాపన, విఘ్నేశ్వర పూజ ,స్వస్తి పుణ్యాహవాచనం, గోపూజ ,నవగ్రహ ,యోగిని ,క్షేత్రపాలక ,సర్వతో భద్ర మండప ఆరాధన, గణపతి ,నవగ్రహ, రుద్ర ,సరస్వతి , లక్ష్మి ,చండి హోమములు. మరియు శ్రీ మహా సరస్వతి అమ్మవారికి 108 లీటర్ల ఆవు పాలతో క్షీరాభిషేకం, వివిధ ఫల రసాభిషేకము , పుష్పార్చన కుంకుమార్చన, .సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి . ఈ సందర్భంగా గా శ్రీ శివ పార్వతి జ్ఞాన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ దుర్గా మల్లీశ్వరి కి ఉత్తమ ఆధ్యాత్మిక సామాజిక సేవా పురస్కారం వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధ శర్మ సంధ్య దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శైవ మహాపీఠం సభ్యులు ముదిగొండ పద్మజ, శివలెంక దాక్షాయణి, ములుగు కృష్ణకుమారి, పత్తిపాటి విశాల, మల్లంపల్లి శ్రీదేవి, ముదిగొండ వాణి, ములుగు లక్ష్మీ, నిర్మల, మాధురి, ప్రసూన, గౌతమాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల రాజవీరేశ్వర శాస్త్రి, నాగలలిత దంపతులు, ముదిగొండ కల్పవల్లి వీరేశ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సమాజ్ సేవా సమితి జాతీయ ఉపాధ్యక్షులుగా ఎస్ సుభాష్ కుమార్ నియామకం



హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూస్ );దళిత సమాజ్ సేవా సమితి జాతీయ ఉపాధ్యక్షులుగా మరియు ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలకు ఇన్చార్జ్ గా సికింద్రాబాద్ అంబేద్కర్ నగర్ కు చెందిన ఎస్ సుభాష్ కుమార్ నియమితులైనారు. ఈ మేరకు దళిత సమాజ సేవా సమితి కోర్ కమిటీ నియామక ఉత్తర్వులు జారి చేసింది.మీ రెండు రాష్ట్రాలలోని రాష్ట్రం/జిల్లా/డివిజన్/శాసనసభప్రాంతాలలో కమిటీలను ఏర్పాటు చేయాలని దళిత సమాజ సేవా సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కుమార్రాజ్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మెడికల్ టూరిజం హబ్ ను రాష్ట్రానికి కేటాయించాలి:లోక్ సత్తా పార్టీ డిమాండ్



హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూస్ ); ఉచితాల ప్రస్తావన లేకుండా, ఆడంబరాలకు పోకుండా, ప్రలోభాలకు గురిచేయకుండా ఆర్థిక అభివృద్ధి సాధనే లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2026-27వార్షిక బడ్జెట్ లో ప్రకటించిన విధంగా దేశంలో ఏర్పాటు చేయనున్న ఐదు మెడికల్ టూరిజం హబ్ లలో ఒకటి రాష్ట్రనికి కేటాయించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఫార్మ రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించి ఫార్మ రాజధానిగా గుర్తింపు పొందిన హైద్రాబాద్ మెడికల్ టూరిజం హబ్ తో వైద్య పరిశోధన వినూతన ఆవిష్కరణలు జరిగి రాష్ట్రంలో ప్రజారోగ్యం మెరుగుపడుతుందని యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో కృషిచేయాలని తుమ్మనపల్లి కోరారు.

# 15వ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దివిటి యెల్లప్ప



తాండూర్ ఫిబ్రవరి 4::15వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దివిటి ఎల్లప్ప ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.వార్డ్ ఇంచార్జి రాథోడ్ సుమిత్ర ఆధ్వర్యంలో.. వార్డులో గడప గడపకు వెళ్లి ఓటర్లకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డ్ ప్రజలు చేతి గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థి ఎల్లప్ప విజ్ఞప్తి చేశారు. వార్డు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబా టులో ఉండి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరి స్తామని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి యెల్లప్ప పేర్కొన్నారు. **వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డులో ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీరదించాలన్నారు.**

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివ, రాజేశ్వర్, తానేషా, రవి కుమార్, గోపాల్, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూ స్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ 7వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ సమీపానగల వశిష్ట గోశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది ఈ వేడుకల్లో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో మరియు ఉత్తమ నాయకులకు బెస్ట్ లీడర్ అవార్డుతో సత్కరిస్తున్నట్లు తెలిపారు ఈ వేడుకలకు ఢిల్లీ నుంచి ప్రొఫెసర్ డిపి మిశ్రా ప్రెసిడెంట్ రామాలయం ఫౌండేషన్ విశిష్ట అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అవసరాల ప్రసాద్ శర్మ గౌరవ అతిథిగా నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ నారగోని మరియు మేధావులు నాయకులు పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో కేబీ శ్రీధర్ జాతీయ అధ్యక్షుడు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ సల్వరాజ్ నేషనల్ కోఆర్డినేటర్ చిత్రా నేషనల్ అడ్వైజర్ రాజు ఫౌండర్ మెంబర్ శ్రీ నాదెండ్ల సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ స్టేట్ వాసుదేవరావు జనరల్ సెక్రెటరీ తెలంగాణ స్టేట్ డాక్టర్ పద్మిని మహిళా విభాగం స్టేట్ ప్రెసిడెంట్ సుజాత స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మహిళా విభాగం నవీన్ యువజన విభాగం స్టేట్ జనరల్ సెక్రెటరీ సరిత యాదాద్రి జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

- **సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబెర్ ఉపేందర్ గుప్తా**



హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూస్ ); ఆయుర్వేదిక్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబెర్ ఉపేందర్ గుప్తా కోరారు. హైదర్ గూడ, ఎన్ఎస్ఎస్ లో చరకుడు ఆయుర్వేద ఫార్మసీ ఆధ్వర్యంలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు కొండా మాధవి, శ్రీనివాస్ గురూజీ లు రూపొందించిన ఆయుర్వేదిక్ ఉత్పత్తులను విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పురాణాల కాలం నుండి ప్రకృతి వనమూలికలతో ఆయుర్వేద వైద్యం వాడుకలో ఉందని అన్నారు.పక్షవాతం మధుమేహం వంటి వ్యాధులకు హిమాలయ మూలికలతో ఈ ఉత్పత్తులను తయారు చేశారని తెలిపారు. అలోపతి, హోమియోపతి, ఆయుర్వేదం మూడు కూడా వైద్య రంగంలో ఆయా పరిస్థితులకు అనుగుణంగా పనిచేస్తాయని చెప్పారు.ఆయుర్వేదిక్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని సెన్సార్ బోర్డ్ మెంబెర్ ఉపేందర్ గుప్తా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య నిపుణులు బ్రాహ్మాచారి, మాజీ డీసీసీబీ నల్గొండ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టి బాబు నాయక్ , సుధాకర్ , సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్స్ కోడ్స్ లను రద్దు చెయ్యాలి

- **ఈ నెల 12 నా దేశ వ్యాప్తంగా జరిగే సమ్మె ను జయప్రదం చెయ్యాలి**
- **సీపీఐ ఎమ్ ఎల్ సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, పిలుపు**




మెదక్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూస్ ); నాలుగు లేబర్స్ కోడ్స్ లను రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12 నా దేశ వ్యాప్తంగా జరిగే సమ్మె ను జయప్రదం చెయ్యాలని సీపీఐ ఎమ్ ఎల్ సీపీ పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు.కేంద్రంలో 4 వ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, పెట్టుబడి దారుల అనుకూల విధానాలు అమలు చేస్తూ , ప్రజలను కోలుకునే విధంగా తయారు చేస్తూ , పెట్టు బడి దారులకు, అన్ని రకాల మేలు చేస్తుంది అని మండి పడ్డారు, పేదలు నిర్మించుకున్న భూమి, భక్తి, విముక్తి, అడివి, ఆదివాసీ పోరాటాలను , ఆదివాసీలను చంపి ఆదివాసీలను కంది శికులుగా మార్చి వేశారు , ఇది తాత్కాలిమైన చర్య మాత్రమే , దోపిడి ఉన్నశీ త వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు బీజేపీ ప్రభుత్వం పరిపాలనలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని మండి పడ్డారు, ఇక ప్రజలు తీవ్రంగా బీజేపీ పతనం చెయ్యాలని లేని పక్షం పేద ప్రజలకు బ్రతుకు మనుగడ ఉండదన్నారు , ఈ సమావేశంలో జాశీష శ్రీ విముక్తి జాతీయ నాయకురాలు సంపంగి పదమ్మక్క మాట్లాడుతూ శ్రీలను కూడా అన్ని రకాల అణిచివేత కు గురి చేస్తున్న మనువాద, బ్రాహ్మణి య సంస్కృతి అణిచి వేయాలంటూ కోరారు, పార్టీ మెదక్ జిల్లా బాధ్యులు సంగన్న మాట్లాడుతూ ఈ నెల 12 తేదీన జరిగే దేశ వ్యాప్తంగా జరిగే సమ్మె ను జయప్రదం చేయాలన్నారు, ఈ ప్రోగ్రామ్ లో సుశీల, తల్వార్ సింగ్, జయ కుమార్, సునీల్, సంగారెడ్డి జిల్లా పార్టీ బాధ్యులు రాంరెడ్డి, వెంకటేష్, తదితరాలు పాల్గొన్నారు

# మధుమేహం తో బాధపడుతున్నగృహిణి వైద్యానికి వెస్సో సహాయం

హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నగరనిజం న్యూస్ );రంగారెడ్డి జిల్లా, తొరూర్ గ్రామం, అబ్దుల్లాపూర్మెట్, రాజీవ్ కాలనీ నివాసి దాసోజు శ్రీలత(37) గత నాలుగు సంవత్సరాలుగా తీవ్రమైన మధుమేహం తో బాధపడుతున్నారు. అధిక రక్తపోటు కారణంగా శరీర ఎడమ భాగంలో పక్షవాతానికి గురయ్యారు. నియంత్రణ లో లేని డయాబెటిస్ మరియు తీవ్రమైన ఇన్ఫెక్షన్ కారణంగా కొద్ది రోజుల క్రితం ఆమె కుడి కాలి ఐదు వేళ్లను తొలగించాల్సి వచ్చింది. ప్రస్తుతం ఇన్ఫెక్షన్ శరీరమంతా వేగంగా వ్యాపిస్తున్నందున ఆమె ఆరోగ్యం అత్యంత ప్రమాదకర స్థితిలో ఉంది. ఆర్థిక స్థోమత లేకపోవడం వలన ఆమెకు ఉస్మానియా మరియు గాంధీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స చేయిస్తున్నారు. అయితే, ఇన్ఫెక్షన్ను నియంత్రించేందుకు అవసరమైన యాంటీబయోటిక్ ఇంజెక్షన్లు మరియు మందులు కొనుగోలు చేయడానికి ప్రస్తుతం వారి కుటుంబానికి ఆర్థిక సామర్థ్యం లేదు. ఆమె భర్త నాగేశ్వరరావు వృత్తి రీత్యా కార్పెంటర్ గా పనిచేస్తూ, అదనంగా ఎయిర్టెల్ సిమ్ కార్డ్ కంపెనీలో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నారు. భార్య తీవ్ర అనారోగ్యం తో ఉన్నందున, ఆమెను చూసుకోవ డానికి ఇంట్లోనే ఉండాల్సి రావడంతో, ఆయనకు క్రమం తప్పకుండా పనికి వెళ్లడం సాధ్యం కావడం లేదు. ఫలితంగా కుటుంబానికి ఆదాయం లేకుండా పోయింది. ఈ దయనీయ పరిస్థితిని గమనించిన స్థానిక నాయకులు వెలకుర్తి చంద్రశేఖర్ శ్రీలత వైద్య చికిత్స కొనసాగింపునకు ఆర్థిక సహాయం అందించమని వెస్సో ట్రస్ట్ను సంప్రదించారు. వెస్సో ట్రస్టీలు స్పందించి గౌరవ దాతల సహకారంతో శ్రీలతకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అంద చేశారు

# బాన్సురి వాల క్రిష్ణ దేవాలయ భూమికి సంబంధించిన ఇండ్ల స్వాధీనంలో ఎలాంటి రాజకీయ ఒత్తులు లేవు కర్మన్ ఘాట్ ఆలయ ఈవో లావణ్య



కర్మన్ఘాట్ డివిజన్ ఫిబ్రవరి 4 (నగర నిజం)కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం భూముల పై వస్తున్న అసత్య ఆరోపణలు ఖండిస్తూ పాలకమండలి,ఆలయ ఈవో, హైదరాబాద్ దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ తో కలిసి దేవాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.శ్రీ బన్సారి వాల కృష్ణ మందిరం సంబంధించిన సైదాబాద్ సర్వే నెంబర్ 110 లోని రెండు ఎకరాల 34 గంటల భూమి నీ 2009 లో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం కి దత్త ఇవ్వడం జరిగిందని హైదరాబాద్ దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారమే 11 ఇండ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఇందులో ఎలాంటి రాజకీయ పరమైన దురుద్దేశం లేదని,ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకే చట్టబద్ధంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.ఎండోమెంట్ ట్రిబ్యునల్ ఉత్తరుల పై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదని కర్మాన్ ఘాట్ దేవాలయ ఈవో లావణ్య తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఇండ్ల యజమానులకు ఆక్యుపెన్స్ రైట్ సర్టిఫికెట్ హైదరాబాద్ ఆర్డీవో రద్దు చేసి ఆలయానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఆలయ పరిరక్షణ లో భాగం గా ఇండ్ల యజమానుల పై ఎండోమెంట్ ట్రిబ్యునల్ లో కేసు దాఖలు చేయగా 2020 లో దేవాలయానికి అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని దీని పై ఇండ్ల యజమానులు హైకోర్టు లో కేసు దాఖలు చేయగా 21 ఇండ్ల యజమానులు ప్రతినెల 3500 చొప్పున దేవస్థానం కు అద్దె చెల్లించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.అద్దె చెల్లించని 11 మంది ఇండ్ల యజమానుల పై సమగ్ర విచారణ అనంతరం 2025 లో ఎండోమెంట్ ట్రిబ్యునల్ దేవస్థానం కు అనుకూలంగా తీర్పు ఇస్తూ మూడు నెలల లో ఇండ్లను దేవస్థానం కు స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఆదేశాలు ఉన్నాయని దేవాలయ చైర్మన్ ఈదుల కంటి సత్యనారాయణ తెలిపారు.దేవాలయ సంబంధించిన భూములను ఎవరు కబ్జా చేయటానికి ప్రయత్నించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కర్మన్ఘాట్ హనుమాన్ దేవస్థాన ధర్మకర్త లు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, పూల నాగరాజు, బండి గారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, ఎం రాజేశ్వరి, పూజారి అంబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు - అమరచింత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన

- ఎన్నికల శాంతికి భంగపరిచే ప్రయత్నాలు ఏవైనా కఠిన చర్యలు తప్పవు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి
- డిసి అర్బి డి.ఎస్.పి బాలాజీ నాయక్






వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 4(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నాడు ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీ ల పరిధిలోని,పాఠశాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వనపర్తి డిసిఆఆర్బీ డిఎస్పీ బాలాజీ విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లపై ఆత్మకూరు సీఐ శివకుమార్,ఆత్మకూరు ఎస్సై, జయన్న అమరచింత ఎస్సై, స్వాతి గార్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా అమరచింత జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అమరచింత ఆత్మకూరు ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ , అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేనిపక్షంలో నగదు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, ఆత్మకూరు ఎస్సై, జయన్న,అమరచింత ఎస్సై స్వాతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తత

- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పై తీవ్ర విమర్శలు
- మేడ్చల్ డీసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్
- తమ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదన్న మాటలు అవస్తవం:-బిఆర్ఎస్ అభ్యర్థి సుగుణ రమేష్





మేడ్చల్ జనవరి 4(నగరనిజం) ఎల్లంపేట్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉద్రిక్తతకు దారి తీసింది. ప్రచారంలో భాగంగా రాజబొల్లారం గ్రామం లో 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేశల రాణి నారాయణ గౌడ్ ఎన్నికల ప్రచారానికి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ వార్డు కార్యాలయం ముందు నిర్వహించిన సమావేశంలో వజ్రేష్ యాదవ్ ప్రసంగించారు. ఆయన ప్రసంగంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై తీవ్ర విమర్శలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ 6వ వార్డు అభ్యర్థి సుగుణ రమేషు బకరా చేస్తున్నారని వ్యాఖ్యానించడంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో స్పందించిన బీఆర్ఎస్ అభ్యర్థి సుగుణ రమేష్, తమ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదన్న ఆరోపణలు అవాస్తవమని, మాజీ ఎమ్మెల్యే మల్లారెడ్డి సొంత నిధులతో గ్రామంలో రోడ్లు వేసి అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. దీనికి ప్రతిగా కాంగ్రెస్ అభ్యర్థి రాణి నారాయణ గౌడ్ బీఆర్ఎస్ నాయకులపై అవినీతి ఆరోపణలు చేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. అనంతరం వజ్రేష్ యాదవ్ మళ్లీ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామ అభివృద్ధి వేగంగా జరుగుతుందని, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ క్రమంలో కొంతసేపు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల నినాదాలతో ప్రాంతం హోరెత్తింది. స్థానిక నాయకుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

# రీసెర్చ్ సూపర్వైజర్ గా పడాల తిరుపతి



**రాయికల్ ఫిబ్రవరి 04 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పడాల తిరుపతి మండలం నుండి మొట్టమొదటిసారిగా పీహెచ్డీ చేసే విద్యార్థులకు వృక్ష శాస్త్ర విభాగంలో పర్యవేక్షకుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు శాతవాహన యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ధ్రువ పత్రం అందుకున్నారు. పర్యవేక్షకుడిగా ఉంటూ ఆయన పరిశోధనలు కొనసాగించనున్నారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ , సిబ్బంది అభినందించారు.**

# వ్యవసాయ సంక్షోభాన్ని నివారించి రైతులను లాభాల బాటలో నడపాలి

- ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత
- రెండేళ్లలో రైతుల సంక్షేమంపై దృష్టి పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి



తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ :నగర నిజం ఫి ఫిబ్రవరి 4 బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో మునిగి పోయిందని, తద్వారా రైతులు అప్పుల ఊబిలో కూరుకుని పోయారని, ఇదే విషయాన్ని నిన్న పార్లమెంటు వేదికగా సిచువేషన్ అసెస్మెంట్ సర్వే 2018 – 19 ను కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్నాథ్ ఠాగూర్ వెల్లడించారని, ఇది ఆందోళన కలిగించే అంశమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు.సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒక్కొక్క రైతు కుటుంబంపై తలసరి అప్పు ఒక లక్ష 52 వేల113 ఉందని, నెల వారి రైతు కుటుంబం ఆదాయం జాతీయ సగటు రూ. 10,218 కన్నా తెలంగాణ రైతు కుటుంబం తలసరి ఆదాయం రూ 9,403 మాత్రమే ఉందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని ఆదాయం పొందేందుకు కూరగాయల సాగు, డైరీ ఫామ్, కోళ్లు, గొర్రెల పెంపకం, ఆయిల్ ఫాం, సెరికల్చర్, పప్పు దినుసులు వంటి ప్రత్యామ్నాయ పంటల మార్గాలను అనుసరించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలని, ఈ మేరకు ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను రూపొందించి అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో 91% మంది రైతులు అప్పుల ఊబిలో ఉండడం ఆందోళన కలిగించే విషయమని చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రంలో 95% మంది సన్నా చిన్న కారు మధ్యతర రైతులు ఉన్నారని, సరైన ఆదాయం లేక పంటలు గిట్టుబాటుగాక, పండక అప్పుల పాలై రైతులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని చిన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు కేవలం వ్యవసాయంపైనే ఆధారపడకుండా ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ వ్యవసాయ అనుబంధంగా ఉండే పంటలపై దృష్టిని సారించాలని, దీంతో స్థిరాదాయం ఉంటుందని అన్నారు. వ్యాల్యూ ఎడిషన్ విధానం మంచిదని ఉదాహరణకు వరిని బియ్యం గా మార్చి మార్కెట్లో అమ్మడం ద్వారా అధిక లాభం పొందవచ్చని అన్నారు.పక్కాగా నీటి లభ్యత ఉంటే వ్యవసాయం గిట్టుబాటుగా ఉంటుందని, అదే వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తే జూదం ఆడినట్లుగా ఉంటుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. అందుకు కృష్ణా, గోదావరి నది జలాలను ప్రతి ఎకరాకు అందిస్తే పంటలు పుష్కలంగా పండి రైతులు లాభ పడతారని, నదీ జలాలను రైతులు అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రెండేళ్లుగా వ్యవసాయ రంగానికి, రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి అనేక చర్యలు చేపట్టారని చిన్నారెడ్డి తెలిపారు.వ్యవసాయానికి నీళ్లు, నాణ్యమైన విత్తనాలు, సేంద్రియ ఎరువులు ముఖ్యమని కానీ ఇటీవల ఎక్కువగా యూరియా వాడకం, క్రిమిసంహారక మందులు వాడకం జరుగుతోందని, ఇది మనిషికి, వాతావరణానికి ప్రమాదకరమని చిన్నారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని ప్రతి ఏటా భూసార పరీక్షలు జరిపించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ప్రాంతాలవారీగా అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచాలని, ఆగ్రోస్ సంస్థ ద్వారా వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు సన్నకారు రైతులకు అద్దెకిచ్చేలా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు రైతు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటాయని, తద్వారా రైతులు అప్పుల భారీ నుంచి బయటపడే అవకాశం ఉంటుందని చిన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మల్లారెడ్డి పై తీవ్ర విమర్శలు డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జనవరి 4(నగరనిజం) ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా వివిధ వార్డులలో కార్నర్ మీటింగ్ లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం, రాజ బొల్లారం తండా, ఘనాపూర్, రావల్కోల్, సోమారం, ఎల్లంపేట వార్డులలో ఎన్నికల ప్రచారంలో ఎలక్షన్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ప్రజల ఓట్లతోని గెలిచి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నాడని ఎమ్మెల్యే మల్లారెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు వినియోగదారులకు సన్న బియ్యం అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రావల్కోల్ వార్డు లో వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రవి ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మణికంఠ,కౌడె మహేష్, శేఖర్ గౌడ్, రామస్వామి, రంజిత్, పానుగంటి మహేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ హైస్కూల్‌లిచింతల్‌లోకల్చరల్ ఫియస్టా వైభవంగా

- విద్యార్థుల ప్రతిభకు చప్పట్లు కొట్టిన తల్లిదండ్రులులి
- విద్య, క్రీడ, సాంస్కృతిక రంగాల్లో మెరిసిన ప్రతిభావంతులు





కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నగర నిజం ప్రతినిధి):హైదరాబాద్‌లోని నారాయణ హైస్కూల్ చింతల్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే సాంస్కృతిక ఉత్సవం ‘కల్చరల్ ఫియస్టా’ ఈసారి అట్టహాసంగా, ఆహ్లాదకరంగా జరిగింది. విద్యార్థుల సృజనాత్మక ప్రతిభ, కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణ మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను ఘనంగా విజయవంతం చేశారు.వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, వెస్ట్రన్ డ్యాన్స్‌లు, నాటకాలు, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు తెలంగాణ సంస్కృతి సౌందర్యాన్ని ప్రతిబింబించగా, పెద్ద తరగతుల విద్యార్థులు చేసిన ఆధునిక నృత్యాలు, నాటికలు ఆధునిక సమాజంపై ఆలోచన రేకెత్తించేలా నిలిచాయి. పాఠశాల సంగీత బృందం చేసిన లైవ్ ప్రదర్శనకు చప్పట్ల వర్షం కురిసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులలో సర్వాంగ అభివృద్ధి, సాంస్కృతిక చైతన్యం పెంపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని పేర్కొన్నారు. “విద్యార్థులు పుస్తక పరిధిలో మాత్రమే కాకుండా సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, జట్టుగా పని చేయగల నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఆ దిశగా ఈ కల్చరల్ ఫియస్టా వంటి కార్యక్రమాలు ముఖ్య భూమిక వహిస్తున్నాయి” అని తెలిపారు.వేదికపై విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేశారు. ఫ్యూజన్ గ్రూప్ డ్యాన్స్, స్కేటింగ్, సంగీత పోటీలు వంటి జాతీయస్థాయి పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందంతో మురిసిపోయారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలతో ఉత్సాహంగా గడిపారు. వేదిక అలంకరణ, సౌండ్ సిస్టమ్, లైటింగ్ ఈ వేడుకను ఒక విజువల్ ఫీస్ట్‌గా మార్చాయి. చివర్లో విద్యార్థుల సమూహ నృత్యంతో కార్యక్రమం ముగిసింది.నారాయణ హైస్కూల్ చింతల్ శాఖ ఈ వేడుక ద్వారా మరోసారి నిరూపించింది---వారు కేవలం విద్యా ప్రమాణాలకే కాకుండా సంస్కృతి, సృజనాత్మకత, విలువల పెంపుకు కట్టుబడి ఉన్న విద్యాసంస్థ అని. పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గౌతమి టెక్నో స్కూల్ చింతల్ వార్షికోత్సవం వైభవంగా






కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నగర నిజం ప్రతినిధి):చింతల్‌లోని గౌతమి టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు గాజులరామారం మహారాజా కార్యాలయంలో ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను రంగరించారు.వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, పాటలు, మాయాజాల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. చిన్నారుల ఉత్సాహభరిత ప్రదర్శనలకు తల్లిదండ్రులు చప్పట్లతో స్పందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె. రవీందర్ రెడ్డి మరియు కే. దీపక్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని వారు పేర్కొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. చివరగా సమూహ నృత్యంతో వేడుకలు ముగిశాయి.

# మహబూబ్ నగర్ పలు వార్డులలో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో కార్నర్ మీటింగ్

- పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి





మహబూబ్ నగర్ జిల్లా నగర నిజం ఫిబ్రవరి 4 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) మహబూబ్ నగర మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో బుధవారం నాడు పలు వార్డులలో గెలుపే లక్ష్యంగా కేంద్రం సంతోష్ నగర్ కాలనీ,శ్రీనివాస్ కాలనీ 7వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సత్యావతి ప్రవీణ్ యాదవ్ తరపున టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి గారు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం(కార్నర్ మీటింగ్) లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టుతూ,బిఆర్ఎస్,బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.అలాగే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని,పట్టణ అభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు.రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ఓట్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవకాశం కల్పించి ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న
- 19వ వార్డ్ ఎంఐఎం అభ్యర్థి నీరటి విజయలక్ష్మి



తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో 19వ వార్డ్ ఎంఐఎం అభ్యర్థి నీరటి విజయలక్ష్మి పతంగి (కైట్) గుర్తుకు ప్రచారాన్ని వేగవంతం చేశారు. బుధవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా 19వ వార్డ్ ఎంఐఎం అభ్యర్థి నీరటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో.. జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సీతారాం పేట్, బృందావన్ కాలనీ తదితర కాలనిలోఅభ్యర్థి నీరటి విజయలక్ష్మి, పతంగి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి.. ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ చైర్మన్ల కైవసం పై గెలుపే లక్ష్యంగా సమావేశం

- మంత్రి వాకిటి శ్రీహరి తో - ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్





గద్వాల జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 4(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజ్ )గద్వాల మునిసిపాలిటీ కి సంబంధించిన గందర గోళం పై ఇద్దరు నాయకుల సుదీర్ఘ చర్చ. పాత కొత్త నాయకులు అందరూ సమన్వయంతో పని చేసి అన్ని అన్ని మున్సిపాలిటీలలోని చైర్మెన్ పదవులు కైవసం చేసుకోవాలని సూచన.నాగర్ కర్నూల్. పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర క్రీడలు శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి ని కలిసి తేనేటి విందులో పాల్గొని వారి మిత్రుత్వాన్ని గుర్తుచేసుకొని ఒకరినొకరు ఆ లింగనం చేసుకోవడం జరిగింది. మునిసిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ ఎన్నికల ప్రచార వివరాలను మరియు నామినేషన్ల వివరాలను మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించడం జరిగింది.గద్వాల మున్సిపాలిటీకి సంబంధించి బి – ఫార్మ్ ల విషయంలో జరుగుతున్న సందిగ్ధం మరియు గందరగోళానికి పరిష్కార మార్గాన్ని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఏ సంపత్ కుమార్ మరియు మంత్రి వాకిటి శ్రీహరి సుదీర్ఘ చర్చలు జరిపి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులను సమన్వయం చేస్తూ ఎలా ముందుకు పోవాలో ప్రణాళికా రచించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ విధానాలకు పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే వారిపై పార్టీ పరమైన చర్యలు ఉంటాయని మరియు. కాంగ్రెస్ పార్టీలో అసమ్మతితో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలకు అందరికీ న్యాయం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సంపత్ కుమార్ తెలిపారు.

# 33వ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ప్రహ్లాద్ కులకర్ణి



తాండూర్ ఫిబ్రవరి 4:::33వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ప్రహ్లాద్ కులకర్ణి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.వార్డ్ ఇంచార్జి కలాల్ నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో.. వార్డులో గడప గడపకు వెళ్లి ఓటర్లకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డ్ ప్రజలు చేతి గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థి ప్రహ్లాద్ కులకర్ణి విజ్ఞప్తి చేశారు. వార్డు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ప్రహ్లాద్ కులకర్ణి పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డులో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి అశ్వీరదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లింగదల్లి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్, ముస్తఫా, మాజీ సర్పంచ్ లాలప్ప, కలాల్ నరసింహులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి



తాండూర్ : వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 23వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ వార్డులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని వార్డులోని ఓటర్లతో మమే కమై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు.అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ ని కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం..

- ప్రచారంలో దూసుకుపో తున్న 11 వార్డ్ బిజెపి అభ్యర్థి ఇందూరు రాములు

తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని 11 వ వార్డు బిజెపి అభ్యర్థి ఇందూరు రాములు ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నారు. 11వ వార్డులోని ఆదర్శనగర్, కట్ట మైసమ్మ, వరసిద్ధి వినాయక ప్రాంతాలలో ఇందూరు రాములు ప్రచారం జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 11వ వార్డులో వివిధ సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, త్రాగునీరు తదితర సమస్యలు ఉన్నాయని అన్నారు. సమస్యలను పరిష్కరించాలంటే కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. ప్రచారంలో తనకు కాలనీ వాసుల నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని అన్నారు. తాను అత్యధిక మెజారిటీతో విజయం సాధించనున్నట్లు ఇందూరు రాములు స్పష్టం చేశారు.

# జనావాసాల్లోకి పులి సంచారం బండకొత్తపల్లి గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : సర్పంచ్ గద్వాల ఉపేందర్



గుండాల మండల్/ నగర నిజం:గుండాల మండల పరిధిలోని ఆనంతారం గ్రామంలో పులి జనావాస ప్రాంతాల వైపు సంచరిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పశువులు, మూగజీవాలు పులి దాడిలో బలయ్యాయి. ఈ ఘటనలు స్థానిక ప్రజల్లో భయాందోళనలకు కారణమవుతున్నాయి. అడవులు, పొలాల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. పులి సంచారం మనుషులపై కూడా ప్రమాదంగా మారే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు చాలా కీలకం.

- **మండల ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకుండా ఉండాలి.**
- **ముఖ్యంగా పొలాలకు, అటవీ ప్రాంతాల సమీపానికి వెళ్లే సమయంలో గుంపులుగా వెళ్లడం మంచిది.**
- **పశువులను రాత్రి వేళల్లో తెరిచి ఉన్న ప్రదేశాల్లో వదలకుండా సురక్షితంగా కట్టివేయాలి.**
- **పిల్లలను అనవసరంగా బయటకు పంపకుండా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలి.**
- **పులి అడుగుల ముద్రలు, అరుపులు లేదా కదలికలు కనిపించిన వెంటనే గ్రామ పెద్దలకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.**
- **అటవీ శాఖ కూడా ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని పులి సంచారం ఉన్న ప్రాంతాల్లో పర్యవేక్షణను పెంచాలి.**
- **పోలీస్ శాఖ, గ్రామ పాలక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.**
- **ఇలాంటి పరిస్థితుల్లో భయపడకుండా, అప్రమత్తతతో వ్యవహరించడం చాలా ముఖ్యం. ప్రజల సహకారం,**
- **అధికారుల చురుకైన చర్యలతోనే ఈ ప్రమాదాన్ని నివారించగలం ప్రజలందరూ అప్రమత్తంగా ధైర్యంగా ఉండండి అని సర్పంచ్**

గద్వాల ఉపేందర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న పోచంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు



భూదాన్ పోచంపల్లి, 4, ఫిబ్రవరి,నగర నిజం: పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. ప్రచారంలో భాగంగా 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఓటర్లకు హామీ ఇస్తున్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆరు గ్యారంటీ' పథకాలను ప్రజలకు వివరించారు. ఈ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికి అందాలంటే మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తడక వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని, పార్టీ జెండాలు, నినాదాలతో వార్డును హోరెత్తించారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ 2వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య



చౌటుప్పల్ ,4, ఫిబ్రవరి, నగర నిజం: చౌటుప్పల్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. ఈ క్రమంలో 2వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి వర్గాన్ని సమానంగా చూసుకుంటూ పారదర్శక పాలన అందిస్తానని అన్నారు.కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూధాన్ పోచంపల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం



భూధాన్ పోచంపల్లి, 4, ఫిబ్రవరి (నగర నిజం) :భూధాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్ తన వార్డులో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. బుధవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొని లహరి కిరణ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాల నిలిపివేతపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 10వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థి చేరాల లహరి కిరణ్ మాట్లాడుతూ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు, నినాదాలతో వార్డంతా హోరెత్తించారు.

## భూదాన్ పోచంపల్లిలో 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం



భూదాన్ పోచంపల్లి, 4, ఫిబ్రవరి (నగర నిజం) :భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం జోరుగా కొనసాగుతోంది. ఈ ప్రచారంలో భాగంగా 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రచార సమయంలో ప్రభుత్వ పథకాలను వివరించిన అభ్యర్థి, స్థానిక సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఓటర్లకు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వాటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి చేరాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వార్డును ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని వెల్లడించారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు, నినాదాలతో వార్డును హోరెత్తించారు.


## భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో రెండవ వార్డు కాంగ్రెస్ ప్రచారం జోరు






భూదాన్ పోచంపల్లి, 04, ఫిబ్రవరి (నగర నిజం) :భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. ప్రచారంలో భాగంగా రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సాధకబాధకాలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ స్థానిక సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. ఈ పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి చేరాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. వార్డును ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండారు ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరై పార్టీ జెండాలు, నినాదాలతో వార్డంతా హోరెత్తించారు.

## పోచంపల్లి మున్సిపాలిటీలో మూడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం జోరు








పోచంపల్లి, 4, ఫిబ్రవరి (నగర నిజం) :పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రచారంలో భాగంగా మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రావుల జంగయ్య ఇంటింటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఓటర్లకు భరోసా ఇస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల వివరాలను ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి చేరాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. వార్డును ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అభ్యర్థి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు, నినాదాలతో వార్డును హోరెత్తించారు.